నల్లా బిల్లులు వసూలయ్యేనా!

- మున్సిపాలిటీల్లో వసూలు కావాల్సింది రూ.10.98 కోట్లు
- ఇప్పటి వరకు రూ.70లక్షలు మాత్రమే వసూలు



బిల్లులు వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో నల్లా బిల్లులు సరిగా వసూలు కావడం లేదు. బకాయిలు భారీగా ఉండటంతో ఎలా వసూలు చేయాలనే దానిపై అధికారుల్లో మల్లగుల్లలు పడుతున్నాయి. ఇంటింటికి మిషన్ భగీరథతో పాటు కృష్ణాజలాలు అందిస్తున్నప్పటికీ వినియోగదారులు బిల్లులు చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. భారీ బకాయిలే ఇందుకు నిదర్శనం అని పేర్కొంటున్నారు. 2024–2025 ఆర్థిక సంవత్సరం ఈనెల 31వ తేదితో ముగియనున్నది. ఈనెల 3వ తేది వరకు 6.46శాతం మాత్రమే నల్లా బిల్లులను వసూలు చేయగలిగారు. ఆర్థిక సంవత్సరం ముగిసే దశకు వచ్చినా నల్లా బిల్లుల వసూళ్లల్లో పురోగతి మాత్రం ఏమీ మి కనిపించడం లేదు.

పేరుకుపోయిన బకాయిలు

మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులుండగా ఈ వార్డుల పరిధిలో 14 వేల 666 నల్లా కనెక్షన్లు ఉండగా వీటిపై రూ.10.98కోట్లు వరకు డిమాండ్ ఉండగా కమర్షియల్‌తో పాటు ఇంటి నల్లాల కనెక్షన్లు ఉండగా నల్లా బిల్లులు మాత్రం చెల్లించడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి దశకు చేరుకున్నా నల్లా బిల్లులు బకాయిల వసూళ్లల్లో ఏ మాత్రం పురోగతిని కనిపించడం లేదు. తాగునీటి విభాగంలో ప్రతి నెలా నల్లా బిల్లులు వసూలు చేసేందుకు బిల్ కలెక్టర్లు పని చేస్తున్నారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా ఇటీవల విధుల్లో చేరినా జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్ల కూడా బాధ్యతలను అప్పగించారు. మున్సిపాలిటీలో నల్లా కనక్షన్ల ద్వారా 10 కోట్ల 27లక్షల 81 వెయ్యి రూపాయల వరకు వసూలు కావడం లేదు. ఇవీ చాలా కాలంగా పెరుకుపోతున్నాయి. తాగునీటి సరఫరాలో తరుచూ ఏర్పడుతున్నప్పటికీ లోపాలు, పైపులైన్లు నిర్మించిన కొద్ది అక్కడక్కడ లీకేజీలు కావడంతో పాటు నీటి ప్రవాహం తగ్గడం, నల్లా కనెక్షన్లు తీసుకున్నవారికి నీటి సరఫరా కాకపోవడం తదితర కారణాలతో వినియోగదారులు బిల్లులను చెల్లించేందుకు ముందుకు రావడం లేదనే విషయం తెలుస్తుంది.

నల్లా బిల్లుల వసూళ్లకు ఐదు టీంలు

మున్సిపాలిటీలో నల్లా బిల్లులను వసూలు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, సెక్షన్ అధికారిని భాగ్యమ్మల పర్యవేక్షణలో ఐదు టీంలను ఏర్పాటు చేశారు. నీటి బకాయిలు కూడా వసూలు చేసేందుకు కూడా ఐదు టీంలను ఏర్పాటు చేయగా వాటిలో 25 మంది ఉన్నారు. వీటితో పాటు నల్లా బిల్లుల వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టిని సారించారు. వీరందరు ఉదయం 8గంటల నుంచే నల్లా బిల్లుల వసూళ్లకు తిరుగుతున్నారు.

వందశాతం వసూలు చేస్తాం



నీటి పన్నులను వంద శాతం వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టుడుతున్నాం. వసూళ్లను ముమ్మరం చేయడం జరిగింది. ఉదయం నుంచి ఇంటింటికి వెళ్లి నల్లా బిల్లులను వసూలు చేస్తున్నారు. తాను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. వందశాతం లక్ష్యంతో ముందుకు వెళ్తున్నందున ప్రజలు కూడా అన్ని విధాలుగా సహకరించాలి.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో కలిసి మిషన్ భగీరథ, ఇరిగేషన్, విద్యుత్, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలతో పాటు మున్సిపాలిటీలో తాగునీటి కొరత, విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఇండియన్ సిమెంటు, అంబుజా సిమెంటు (పెన్నా) యాజమాన్యంతో సమావేశమై మాట్లాడారు. ఆయా ఫ్యాక్టరీల పరిసరాల్లో ఉన్న ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. గ్రామాల్లో విద్య, వైద్య, మౌలిక వసతులకు సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నిధులు అందించాలన్నారు. వాడపల్లి, గణేష్‌పహాడ్, ఇర్కిగూడెం, శూన్యంపహాడ్ గ్రామాల్లో తాగునీరు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటర్ ప్లాంట్లు ఏర్పాటు నీటిని అందించాలన్నారు. అనంతరం మిషన్ భగీరథ వాటర్ ప్లాంటును పరిశీలించారు. సమావేశంలో మున్సిపల్, రెవెన్యూ, మిషనర్ భగీరథ, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు చిన్నతనం నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని లక్ష సాధనకు కష్టపడాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ టెక్నో స్కూల్‌లో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బెజ్జం సాయి, ప్రధానోపాధ్యాయుడు పాండు, సలాకర్, నరసింహారెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రీడలతో మానసిక ప్రశాంతత

పెద్దఅడిశర్లపల్లి : క్రీడలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని అజ్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు క్రీడల్లో రాణించి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, హెచ్‌ఎం జగదీశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : నల్లగొండ పట్టణంలో ఈ నెల 14న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆ సంఘం చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. మంగళవారం చింతకుంట్లలో భారీ ర్యాలీ నిర్వహించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పంది రుద్రమ్మ, శ్రీను, ఎదుళ్ల ఎల్లయ్య, పంది సాయిలు, ఇరిగి నగేష్, ఎదుళ్ల శంకర్, నల్ల ఆదాము, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో యువతకు ప్రాధాన్యం ఇచ్చి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గస్తున్నా నిరుద్యోగ భృతి ఊసే ఎత్తడం లేదన్నారు. నిరుద్యోగుల భవిష్యత్ దృష్ట్యా ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. సమావేశలో సంఘం నాయకులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయికులు

హాలియా : రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేయడం తగదని హాలియా వ్యవసాయా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాతనబోయిన సంతోష్‌కుమార్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి జేజాల సైదయ్య బాబు, నాయకులు పగడాల నాగరాజు, కాకునూరి నారాయణ గౌడ్, ఉంగరాల శ్రీనివాస్, వెంపటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి, మేకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

పెద్దఅడిశర్లపల్లి : మండలంలో వివిధ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 300మంది విద్యార్థులకు లయన్స్ క్లబ్ నల్లగొండ స్టార్స్ వారి ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి ప్రజ్ఞ, వెంకట్‌రెడ్డి ఆర్థిక సహాయంతో మంగళవారం పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగొండ లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రభాకర్‌రెడ్డి, జోన్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నల్లగొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, సెక్రటరీ నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రావు, తదితరులున్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని వినతి



సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలం ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫాం, షూ, బెల్ట్ ఉచితంగా ఇచ్చినా.. వాటికి విద్యార్థుల వద్ద నుంచి రూ.50 చొప్పున వసూలు చేసిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు విద్యార్థులతో కలిసి మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి విద్యార్థుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రసన్న, మౌనిక, రాధిక, వరలక్ష్మి, రాణి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకొండ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు దేవరకొండ పోలీసులు తెలిపారు. మండలంలోని ముదిగొండ, తాటికోల్ వాగుల నుంచి మంగళవారం మూడు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టణంలో పట్టుకున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

పౌష్టికాహార లోపంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దఅడిశర్లపల్లి : గ్రామీణ ప్రాంత మహిళలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం గుడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులు, గదులు, మెడికల్ స్టోర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలన్నారు. ఆమెవెంట ఎంపీడీఓ పద్మ, తహసీల్దార్ మధుహాసిని, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రజాభివృద్ధికి కృషిచేసేది కమ్యూనిస్టులే..



సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ అర్బన్ : దేశంలో హిందుత్వ శక్తులను ఎదిరించి ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెడుతూ నిరుద్యోగ సమస్యను పెంచుతోందన్నారు. ప్రతి సంస్థలో ఆర్‌ఎస్‌ఎస్ అనుచరులను చొప్పించి రాజ్యాంగాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యవస్థలు సరైన దారిలో ఉండాలంటే కార్మికులు, కర్షకులు, సమస్త ప్రజానీకం ఏకమై పోరాటాలు చేయాల్సిన అవసరం కుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి ప్రజాపోరు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, సైదులు, రమేష్‌బాబు, వెంకన్న, రామకృష్ణ, కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, మంగా, సైదమ్మ, నగేష్ పాల్గొన్నారు.

పర్వత్‌రెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలి



పర్వత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ : మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు పల్లా పర్వత్‌రెడ్డి ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో పల్లా పర్వత్ రెడ్డి 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవరకొండ ప్రాంతంలో రైతు కూలీల సంఘాలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఘనత పర్వత్‌రెడ్డిదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేప సుదర్శన్‌రెడ్డి, తూం బుచ్చిరెడ్డి, పార్లపల్లి కేశవరెడ్డి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, పల్లా రంగారెడ్డి, ఎండీ మైనొద్దన్, వెంకటేశ్వరరావు ఉన్నారు.

తెగుళ్ల నివారణతోనే దిగుబడులు సాధ్యం



వరిచేను పరిశీలిస్తున్న ఏఓ మాధవరెడ్డి

గుర్రంపోడు : వరిపంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల అగ్గితెగులు, జింక్‌లోపం, కాండం తొలుచు పురుగు సోకుతున్నట్లు గుర్తించామని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులు, విస్తరణాధికారులతో కలిసి వరిచేలను పరిశీలించారు. వరిలో అగ్గితెగులు లక్షణాలు కనిపించిన వెంటనే లీటరు నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్ లేదా 1.5 మిల్లీలీటరు ఐసోప్రోనిథియోలిన్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 10 కిలోల చొప్పున వేయాలన్నారు. పొట్టదశలో ఉన్నప్పుడు 0.3 ఎంఎల్ క్లోరాంట్రనిలిప్రోల్ లేదా 05 ఎంఎల్ టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని అన్నారు. ప్రస్తుతం వరిలో ప్రధానంగా కనిపించే జింక్‌లోపం నివారణకు 2 గ్రాములు జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట

పెద్దఅడిశర్లపల్లి : రానున్న రోజుల్లో గ్రామగ్రామాన సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రైతులకు కోత విధించిందని ఆరోపించారు. రాష్ట్రంలో 30లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలి

వేములపల్లి : ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని మంగాపురం గ్రామంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్యతో కలిసి రైతు సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయడంతో పాటు రూ.2 లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యాదగిరి, మద్దిరాల రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, శోభా, మున్నయ్య, వెంకటేష్, సత్యం, సైదమ్మ, వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టైలర్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న టైలర్స్ అసోసియేషన్ సభ్యులు

హాలియా : పట్టణానికి చెందిన టైలర్ కొంగరి రవి వారం రోజుల క్రితం బైక్‌పై నుంచి కింద పడటంతో కాలు విరిగింది. హాలియా టైలర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రవిని పరామర్శించి అతనికి సంఘం తరపున రూ.14వేలు అందజేశారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయిటిపాముల శ్రీనివాస్, సెక్రటరీ ముసిని యాదగిరి, గౌరవ అధ్యక్షుడు గడ్డం రమణయ్య, ఆదిమూల ఆంజనేయులు, కోశాధికారి ఆయిటిపాముల రాము, సలహాదారు గడ్డం కృష్ణ, హరిబాబు, చిట్టిమళ్ళ వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, శంకర్, మంగయ్య, గడ్డం శ్రీను, కర్ణాకర్, చైతన్య నాయక్, పున్న కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మిర్యాలగూడటౌన్ : వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో..



అడవిదేవులపల్లి : బంగారుగడ్డ ప్రభుత్వ పాఠశాలలో..

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లో గల వర్డ్ అండ్ డీడ్ ప్రైమరీ స్కూల్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ఖలీమ్, ఉపాధ్యాయులు హబీబా, నజీమా, నశ్రీన, సుమలత, అన్నపూర్ణ, నిఖిత, శిల్ప, కరుణ, నాజీయ, ఫర్హానా, శబానా, కీర్తన, లసియా, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారుగడ్డ ఎంపీపీఎస్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఉపాధ్యాయులు మహిద, సింధూ, అంగన్‌వాడీ టీచర్లు మంగ్లి, లింగి తదితరులు ఉన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పోట్టివానితండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతలు అందజేశారు. అనంతరం ఎంఈవో తరి రాములు మాట్లాడుతూ విద్యార్థులు నిజజీవితంలో కూడా ఇలాగే ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, రూపారెడ్డి, శంకర్, పాపిరెడ్డి, సంధ్య, గంగమ్మ పాల్గొన్నారు.



పొట్టివానితండాలో..



పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పీడీఎస్ బియ్యం పట్టివేత

కొండమల్లేపల్లి : మండలంలోని కేశ్యతండా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా డీసీఎంలో తరలిస్తున్న 60బస్తాల్లోని సుమారు 35క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి డీసీఎంను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ రామ్మూర్తి తెలిపారు.

కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



పూజలు చేస్తున్న రవీంద్రకుమార్

డిండి : మండలంలోని దాసరి నెమలిపూర్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అర్చకులు కనుల పండువగా నిర్వహించారు. కల్యాణంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గంగడి వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లక్పతినాయక్, నరసింహరావు, బాలయ్య, ఈశ్వరయ్య, ఆర్‌వీఆర్, శ్రీనువాసులు, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

దేవరకొండ : అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న సీఐటీయూ నాయకులను మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంతో పాటు మినీ అంగన్‌వాడీ సెంటర్లను మేజర్ అంగన్‌వాడీ సెంటర్లుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో పనిచేసే టీచర్లు, ఆయాలకు వేతనాలు పెంచాలని కోరారు. అరెస్టు అయిన వారిలో నాయకులు బిజిలి లింగయ్య, షేక్ ఇక్బాల్, తదితరులున్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



కొండమల్లేపల్లి : పరీక్ష కేంద్రంలో నంబర్లు వేస్తున్న సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలో బుధవారం నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు వసతులు కల్పించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు సాకేత, కేఎల్‌ఎన్, వాగ్దేవి, పినాక్లి, శ్రీగౌతమి, అద్దంకి– నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డులో గల ఎస్సీ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు రెండు వేల మంది, ద్వితీయ సంవత్సరం రెండు వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు.

కొండమల్లేపల్లి : నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండమల్లేపల్లిలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 350మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. అదేవిధంగా శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 172మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు మంగళవారం ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు.

సాగర్‌లో రెండు పరీక్ష కేంద్రాలు

నాగార్జునసాగర్: ఇంటర్ పరీక్షల నిర్వహణకుగాను నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఈ ఏడాది రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక పరీక్ష కేంద్రం ఉండగా.. మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో ఈ ఏడాది నూతనంగా మరో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇంటర్ విద్యార్థులు నిఘా నీడలో పరీక్షలు రాయనున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్ వచ్చినప్పుడు వారు విద్యార్థుల పట్ల వ్యవహరించే తీరును రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలించనున్నారు.

హాలియాలో రెండు కేంద్రాలు

హాలియా : ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నుంచి జరిగే పరీక్షల నిర్వాహణ కోసం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8.45 గంటలకల్లా పరీక్ష హాల్లోకి చేరుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని విద్యార్థులు వీలైనంత ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

శ్రీపాల్‌రెడ్డి గెలుపుపై సంబరాలు



మిర్యాలగూడ అర్బన్ : విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న పీఆర్టీయూ నాయకులు

గుర్రంపోడు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి గెలుపొందిన సందర్భంగా మంగళవారం గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల జిల్లా కోఆర్డినేటర్‌గా అందరినీ సమన్వయపరిచి శ్రీపాల్‌రెడ్డి గెలుపుకు కృషిచేసిన అద్దంకి సునీల్‌కుమార్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్.యాదయ్య, పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కత్తి యాదగిరిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడంతో ఆ సంఘం నాయకులు మంగళవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలో విజోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, బాలునాయక్, వెంకన్న, ధర్మానాయక్, దస్తగిరి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుడిపాటి కోటయ్య, కృష్ణంరాజు, మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కిశోర్‌నాయక్, అశోక్‌కుమార్, సైదిరెడ్డి, శ్రీనివాస్, గుర్రం రమేష్, సావిత్రి, లక్ష్మిబాయి, విజయదుర్గ, నాగలత, వాణిశ్రీ, ఉమా తదితరులు పాల్గొన్నారు.